# టీసీఎస్ లాభం 12,380 కోట్లు

ముంబై, జనవరి 9: దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.12,380 కోట్ల నికర లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5.6 శాతం ఎగబాకి రూ.60,583 కోట్ల నుంచి రూ.63,973 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.64,259 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. గత త్రైమాసికంలో కొత్తగా 10.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివాసన్ తెలిపారు.

- సంస్థకు భారత్ నుంచి సమకూరిన ఆదాయంలో 70 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం ఆదాయంలో ఈ వాటా 9 శాతంగా ఉన్నది.
- గత త్రైమాసికంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు లభించాయి.
- గత మూడు నెలల్లో సంస్థ నుంచి 5 వేల మంది సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలుగా ఉన్నారు.
- ఉద్యోగుల వలసలు 13 శాతంగా నమోదయ్యాయి.
- ఈ ఏడాది కొత్తగా క్యాంపస్‌ల నుంచి 40 వేల మందిని నియమించుకోనున్న సంస్థ..వచ్చే ఏడాది దీనికంటే అధికంగా రిక్రూట్ చేసుకోనున్నది.
- ప్రస్తుత సంవత్సరానికిగాను ప్రతిషేరుకు రూ.66 ప్రత్యేక డివిడెండ్‌ను కలుపుకొని మొత్తంగా రూ.76 డివిడెండ్‌ను చెల్లించనున్నది.

## మార్కెట్లలో ఆ 15 నిమిషాలు..

*ముంబై, జనవరి 9: దేశీయ స్టాక్ మార్కెట్లు ప్రతీ వారం 5 రోజులు ట్రేడింగ్ అవుతాయన్నది తెలిసిందే. సెలవులు మినహా సాధారణంగా సోమవారం నుంచి శుక్రవారం వరకు ట్రేడింగ్ జరుగుతుంది. రోజూ ఉదయం 9:15 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు స్టాక్స్ క్రయవిక్రయాలుంటాయి. అయితే అసలు మొదలయ్యేది ఉదయం 9 గంటలకేనన్న విషయం మీకు తెలుసా? మరి ఆ 15 నిమిషాలు ఏం జరుగుతుంది?*

| | | |
|---|---|---|
| **9:00-9:07 వరకు** | **ఆర్డర్ ప్లేస్‌మెంట్స్** | ఈ సమయంలో ఇన్వెస్టర్లు ఏ కంపెనీల షేర్లు, ఎన్ని షేర్లు, ఏయే ధరలకు అమ్మాలో.. కొనాలో చూసుకొని ఓ నిర్ణయం తీసుకుంటారు. |
| **9:07-9:08 వరకు** | **ఆర్డర్స్ ఫ్రీజ్** | ఆర్డర్లన్నీ స్తంభించిపోతాయి. ఈ టైంలో మదుపరులు ఇక తమ ఆర్డర్లను మార్చుకోలేరు. అమ్మకందారులు, కొనుగోలుదారులకు వీలుగా ఆ ఆర్డర్లను అందులోని సిస్టమ్ సిద్ధం చేస్తుంది. |
| **9:08-9:12 వరకు** | **ఆర్డర్ మ్యాచింగ్** | నాలుగు నిమిషాలపాటు ఇన్వెస్టర్లు చేసిన ఆర్డర్ల ఆధారంగా అమ్మకందారులను, కొనుగోలుదారులను సిస్టమ్ గుర్తించి సరిపోల్చుకుంటుంది. ఇదే.. స్టాక్స్ ఓపెనింగ్ ధర నిర్ధారణలో సహాయపడుతుంది. |
| **9:12-9:15 వరకు** | **బఫర్ జోన్** | ఇందులో ఏవైనా సరితూగని ఆర్డర్లుంటే వాటి సర్దుబాట్లుంటాయి. |
| **9:15 నుంచి** | **లైవ్ ట్రేడింగ్** | బెల్ మోగగానే ఇన్వెస్టర్ల అన్ని ఆర్డర్లు జరిగిపోతాయి. అమ్మేవారు అమ్మేస్తారు.. కొనేవారు కొనేస్తారు. మధ్యాహ్నం 3:30 వరకు యాక్టివ్ ట్రేడింగ్ జరుగుతూనే ఉంటుంది. |



# స్మాల్-మిడ్ క్యాప్‌దే హవా

**స్టాక్ మార్కెట్లలో మ్యూచువల్ ఫండ్ స్కీముల జోరు**

**డిసెంబర్‌లో 14 శాతం ఎగిసిన పెట్టుబడులు**

ముంబై, జనవరి 9: మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీ స్కీముల్లోకి వచ్చే పెట్టుబడులు గత నెలలో 14 శాతానికిపైగా పెరిగాయి. డిసెంబర్‌లో రూ.41,156 కోట్లకు చేరాయి. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం విశేషం. కాగా, చిన్న, మధ్యతరహా మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మదుపరులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో గత నెల రికార్డు స్థాయికి పెట్టుబడులు వెళ్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) తాజాగా తెలియజేసింది.

### సిప్‌లు ఆకర్షణీయం

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) మదుపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో సిప్‌ల్లోకి పెట్టుబడులు రూ.25,320 కోట్ల నుంచి రూ.26,459 కోట్లకు పెరిగాయి. దీంతో సిప్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.13.63 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో ఇది దాదాపు ఐదో వంతుకు సమానం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.66.93 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే నవంబర్ 30న ఇవి రూ.68.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, స్టాక్ మార్కెట్లు దిద్దుబాటు దిశగా వెళ్లడంతో డెట్ స్కీముల నుంచి రూ.1.27 లక్షల కోట్ల పెట్టుబడులను మదుపరులు వెనక్కి తీసుకున్నారని, దానివల్లే ఈ తగ్గుదల అని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

### ముందుందు అనిశ్చిత పరిస్థితులే..

సమీప భవిష్యత్తులో దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్నే చూస్తామని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని చెప్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడిగా ట్రంప్ వస్తుండటం.. మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. ప్రతీకార సుంకాలు ప్రభావం చూపవచ్చన్న అంచనాలున్నాయి. అయితే దేశీయ మదుపరులు స్టాక్స్‌లో పెట్టుబడులపట్ల ఆసక్తితోనే ఉంటారన్న అభిప్రాయాన్ని చలసాని వ్యక్తం చేశారు. సిప్ పెట్టుబడులు.. స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్టర్లకున్న ఉన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు.

### 33 న్యూ ఫండ్ ఆఫర్స్

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు డిసెంబర్‌లో మొత్తం 33 కొత్త ఫండ్లను ఆఫర్ చేశాయి. వీటి ద్వారా రూ.13,643 కోట్లకు పైగా నిధులను సమీకరించాయి. అంతకుముందు నెల నవంబర్‌లో 18 స్కీములు పరిచయమవగా, రూ.4,000 కోట్ల నిధుల సమీకరణే జరిగినట్టు యాంఫీ తాజాగా ప్రకటించింది. ఇదిలావుంటే థీమ్యాటిక్ కేటగిరీ డిసెంబర్‌లో రూ.15,331 కోట్ల పెట్టుబడుల్ని అందుకున్నది. నవంబర్‌లో ఇది రూ.7,658 కోట్లే. ఇక మిడ్‌క్యాప్ కేటగిరీలోకి రూ.5,093 కోట్లు, స్మాల్‌క్యాప్ రూ.4,667 కోట్లను పొందాయి. బడా స్కీముల్లోకి రూ.2,010 కోట్లు వచ్చాయి. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లోకి రూ.640 కోట్ల పెట్టుబడులు వచ్చాయని యాంఫీ సీఈవో చలసాని చెప్పారు.

# మార్కెట్లకు బ్లూ-చిప్ దెబ్బ

**అమ్మకాల ఒత్తిడిలో బడా షేర్లు • సెన్సెక్స్ 528, నిఫ్టీ 162 పాయింట్లు డౌన్**

ముంబై, జనవరి 9: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలకు లోనయ్యాయి. మార్కెట్ హెవీ వెయిట్ షేర్లైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్) గాను ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఎలా? ఉంటాయోనన్న భయాందోళనలు మదుపరులను వెంటాడాయి. అలాగే తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. పేలవమైన చైనా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా బాండ్లలో అమ్మకాల ఒత్తిడి కూడా నష్టపర్చాయి. ఈ క్రమంలోనే అంతా పెట్టుబడుల ఉపసంహరణకు తెగబడ్డారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 528.28 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 78వేల మార్కుకు దిగువన 77,620.21 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 605.57 పాయింట్లు క్షీణించడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 162.45 పాయింట్లు లేదా 0.69 శాతం దిగజారి 23,526.50 వద్ద ముగిసింది.

### సెన్సెక్స్ 30 షేర్లలో..

టాటా స్టీల్, జొమాటో, ఎల్అండ్‌టీ, టాటా మోటర్స్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా సెన్సెక్స్‌లో నష్టాలను చవిచూశాయి. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అక్టోబర్-డిసెంబర్‌కుగాను 11.95 శాతం వృద్ధితో రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అయితే మార్కెట్ ముగిశాక ఈ ఆర్థిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఆ షేర్‌పై ఈ ప్రభావం లేకుండాపోయింది. ఇక నెస్లే, హిందుస్థాన్ యునీలివర్, ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు పుంజుకున్నాయి.

### రంగాలవారీగా..

రియల్టీ 2.90 శాతం, చమురు-గ్యాస్ 2.19 శాతం, ఎనర్జీ 1.83 శాతం, పవర్ 1.68 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.54 శాతం, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ 1.14 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.17 శాతం, మిడ్‌క్యాప్ 0.96 శాతం మేరకు పడిపోయాయి. కాగా, ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లూ మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి.





### బీమా జ్యువెల్స్ ప్రచారకర్తగా శోభితా ధూళిపాళ

*ఆభరణాల విక్రయ సంస్థ బీమా జ్యువెల్స్ ప్రచారకర్తగా ప్రముఖ నటి శోభితా ధూళిపాళ నియమితులయ్యారు. 'ఎదిగే కొద్ది మరింత ప్రకాశించండి' అనే నినాదంతో సరికొత్త ప్రచారకార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ అభిషేక్ బిందుమాధవ్ మాట్లాడుతూ..నమ్మకం, స్వచ్ఛత, నైపుణ్యం, అంకితభావం అనే పిల్లర్లపై బీమా జ్యువెల్స్ నిర్మించబడిందని, 100 సంవత్సరాలుగా కస్టమర్లకు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. – హైదరాబాద్, జనవరి 9*

# హైదరాబాద్‌లో ఎలీ లిల్లీ జీసీసీ!

న్యూఢిల్లీ, జనవరి 9: ఔషధ రంగ దిగ్గజం ఎలీ లిల్లీ అండ్ కంపెనీ.. హైదరాబాద్‌లో ఓ నూతన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను తెచ్చే యోచనలో ఉన్నది. ఈ మేరకు గురువారం ఇక్కడ ప్రకటించింది. 1,000-1,500 మేర అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగులనూ నియమించుకోవాలని చూస్తున్నది. కాగా, లిల్లీ క్యాపబిలిటీ సెంటర్ ఇండియా (ఎల్‌సీసీఐ) హైదరాబాద్‌గా ఈ జీసీసీని పిలుస్తామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్స్ డెలివరీకి ఆరంభంలో ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌లపై దృష్టి పెడుతామని, దీంతో ప్రపంచవ్యాప్తంగా లిల్లీ సామర్థ్యాలను విస్తరిస్తామని ఓ ప్రకటనలో సంస్థ వెల్లడించింది. ఎలీ లిల్లీ నిర్ణయం.. హైదరాబాద్ ప్రతిష్ఠను మరింత పెంచగలదని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## బెంజ్ 8 మాడళ్లు

పుణె, జనవరి 9: లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్..ప్రస్తుత సంవత్సరంలో దేశీయ మార్కెట్లోకి ఎనిమిది కొత్త మాడళ్లను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. వీటిలో ఎలక్ట్రిక్ మాడళ్లతోపాటు పలు లగ్జరీ మాడళ్లు ఉన్నాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. గడిచిన సంవత్సరంలో సంస్థ రికార్డు స్థాయి 19,565 యూనిట్ల వాహనాలను విక్రయించింది.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)** PUB/0028

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01 **NIT No: C/E.29/TRD/ SC/45/2024-25,** టెండరు నం.C/E.29/TRD/SC/45/2024-25, తేది: 09-01-2025. **పని పేరు:** SC డివిజన్: SC డివిజన్: DKJ, BKL డిపో అధికార పరిధిలోని OHE మాస్ట్‌పై కోతులు ఎక్కడం ఆపడానికి కోతులు పీడిత ప్రాంతంలో యాంటీ క్లైంబింగ్ పరికరాన్ని ఏర్పాటు చేయడం. **అంచనా వ్యయం: రూ. 20,84,522.64, పూర్తి చేయు కాలం:** 180 రోజులు, **ముగింపు తేది:** 10-02-2025న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http:// ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) కాగోరు టెండర్‌దారులందరూ టెండర్ ఫారం ధర మరియు బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతోపాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్

**ఇ-టెండరు ప్రకటన నం. ELS-BZA-eTN-25-2024-25 తేది: 09-01-2025** PUB/0029

దిగువ పని కోసం భారత రాష్ట్రపతి తరపున 31-01-2025న 15.0 గంటల వరకు క్రింద సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01, టెండరు నం. B/E.221/TRS/RC/528. **పని పేరు:** ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ యొక్క ARNO స్టాటర్ మరియు రోటర్స్ మరమ్మతు / రీవైండింగ్-పరిమాణం: 14 నం.లు. (ARNO స్టాటర్స్-07 నం.లు & ARNO రోటర్స్-07 నం.లు) **టెండరు విలువ: రూ. 13,14,210.44, GST సహా), బయానా (బిడ్ సెక్యూరిటీ):** రూ. 26,300.00, **టెండరు డాక్యుమెంట్ ధర: రూ.** 0. **పూర్తిచేయు కాలం:** 24 నెలలు, **టెండరు ముగింపు తేది సమయం:** 31-01-2025న 15.00 గంటలు

కాగోరు టెండరుదార్లు ఏదైనా టెండరుకోసం ఏవేని మార్పుల/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRS/ELS/విజయవాడ

**టెండరు ప్రకటన నం. G/E.29/Tr./ టెండరు ప్రకటన/18/2024-25 తేది: 09-10-2025** PUB/0030

దిగువ పని కోసం భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**టెండరు నం.** GTL-TRD-29-eTN-29-2024-25. పని పేరు: గుంతకల్ డివిజన్: మూరు (MOORU) సెక్షన్‌లో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ (ABS) హట్స్ కొరకు AT సరఫరా యొక్క ఏర్పాటు. **సుమారు విలువ: రూ. 2,95,67,169/-, బయానా:** రూ. 2,97,800/-.

**ముగింపు తేది మరియు సమయం:** 31-01-2025న 15.00 గంటలు

**గమనిక:** టెండరుదార్లు ఉచితంగా **www.ireps.gov.in** నుండి టెండరు డాక్యుమెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in** కు లాగిన్ అవ్వండి.
సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / ట్రాక్షన్, గుంతకల్
A0037

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.**



# తిరుపతి ఘటన.. ఇద్దరు అధికారుల సస్పెన్షన్

- **మరో ముగ్గురిపై బదిలీ వేటు**
- **ఘటన స్థలాలను పరిశీలించిన సీఎం**
- **మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా**
- **కుటుంబంలో ఒకరికి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం**



*తిరుమల దర్శన టోకెన్ల కోసం క్యూలైన్లలో కిక్కిరిసిన భక్తులు (ఫైల్)*

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): తిరుపతి తొక్కిసలాట ఘటనలో నిర్లక్ష్యం వహించిన డీఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డిని ఏపీ సర్కారు సస్పెండ్ చేసింది. ఎస్పీ సుబ్బారాయుడు, జేఈవో గౌతమి, టీటీడీ సీఎస్‌వో శ్రీధర్‌పై బదిలీ వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నది. అధికారులు, పోలీసుల వైఫల్యంతోనే ఘటన జరిగినట్టు ప్రభుత్వం గుర్తించింది. టోకెన్ల జారీ కేంద్రానికి 2వేల మందికే అవకాశం ఉన్నప్పటికీ.. 2500 మందిని ఒకేసారి పంపటంతో తొక్కిసలాట జరిగి ఆరుగురు మృతి చెందినట్టు వెల్లడైంది. కాగా, ఘటనపై తిరుపతి కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. డీఎస్పీ అత్యుత్సాహం కారణంగానే తొక్కిసలాట జరిగిందని నివేదికలో పేర్కొన్నట్టు సమాచారం. తొక్కిసలాట జరిగినా డీఎస్పీ సరిగా స్పందించలేదని, వెంటనే ఎస్పీ సిబ్బందితో ఘటనా స్థలానికి వచ్చి భక్తులకు సాయం చేశారని రిపోర్టులో తెలిపారు. అంబులెన్స్‌ను టోకెన్ కౌంటర్ బయట పార్క్ చేసి డ్రైవర్ వెళ్లిపోయాడని, 20 నిమిషాలపాటు అందుబాటులోకి రాలేదని పేర్కొన్నారు. మరోవైపు డీఎస్పీ గేట్లు తెరవడంతోనే తొక్కిసలాట జరిగినట్టు ప్రాథమికంగా తెలిసిందని టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్, మంత్రులు గురువారం పరిశీలించారు. అనంతరం రుయా దవాఖాన వద్ద చనిపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. తొక్కిసలాటలో మరణించిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, వారి కుటుంబాల్లో ఒకరికి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరికి రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం, పాక్షికంగా గాయాలైన 33 మందికి ఒక్కొక్కరికి రూ.2లక్షల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపింది. తొక్కిసలాట అనంతరం తిరుపతిలోని అన్ని కౌంటర్లలోనూ వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్ల జారీని శరవేగంగా చేపట్టారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకూ టోకెన్లు జారీ చేశారు. మళ్లీ గురువారం తెల్లవారుజామున 5గంటలకు కౌంటర్లను తెరిచి, టికెట్ల జారీని కొనసాగించారు. ఉదయం 10 నుంచి 11గంటల వరకు టికెట్ల పంపిణీ ముగిసింది. మొత్తం లక్షా 20వేల సర్వదర్శనం టోకెన్లను భక్తులకు అందజేశారు.



*తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్*

## ఇది చాలా దురదృష్టకరం: శ్రీనివాస్‌గౌడ్

వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోగా, పలువురు గాయపడిన ఘటన దురదృష్టకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ఆయన సానుభూతి ప్రకటించారు. లోపాలను సరిదిద్ది ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఏపీ సర్కారుకు సూచించారు. తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఉపేంద్ర, నరేశ్, రాధికారెడ్డి, మంత్రి శ్రీదేవితో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ నుంచి చాలా మంది భక్తులు నిత్యం తిరుమలకు వెళ్తారని, ఈ నేపథ్యంలో ఇక్కడ కూడా టీటీడీ టికెట్ కౌంటర్లు ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. భక్తులకు ఆన్‌లైన్‌లో టికెట్లిస్తే ఈ ప్రమాదం జరుగకపోయి ఉండేదని అభిప్రాయపడ్డారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు.

# పన్ను వసూళ్లలో వేగం పెంచాలి

- **నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**
- **మార్చిలోగా ఎల్ఆర్ఎస్‌లు పరిష్కరించాలి**
- **మున్సిపల్ కమిషనర్లకు ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడీఎంఏ డైరెక్టర్ హెచ్చరిక**

హైదరాబాద్, జనవరి 9 (నమస్తే తెలంగాణ): పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏయూడీ) ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, సీడీఎంఏ డైరెక్టర్ శ్రీదేవి మున్సిపల్ కమిషనర్లను హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో 142 మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో ఆశించిన విధంగా పన్నులు వసూలు కావడం లేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్‌లు పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే ఆరు నెలల్లో 48 మున్సిపల్ కమిషనర్లు, 300 టౌన్‌ప్లానింగ్ అధికారులను నియమించబోతున్నట్టు తెలిపారు. సౌర విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వచ్చే నెల 1 నుంచి కొత్తగా అమల్లోకి రానున్న 'బిల్డ్ నౌ' పోర్టల్‌తో మార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. భవనాల అనుమతుల విషయంలో ప్రస్తుత ఫీజులు పెంచే ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది.





**PUSHPA RULES THE BOX OFFICE**

**విజయవంతమైన 37వ రోజు**




**సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 10.40,2.20,6.00,9.45**

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
INOX GSM - మధీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
ఎఎఎ - అమీర్‌పేట్
AMB ఎఎంబి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

**హిందీ వెర్షన్: యాకుత్‌మహల్ - యాకుత్‌పుర, వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్, కమల 70 ఎ/సి - భైంసా**

పివిఆర్‌యస్2 - వరంగల్
గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
పివిఆర్ జీవన్‌రెడ్డి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
వెంకటరమణ ఎ/సి - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల ఎ/సి - భైంసా
రంగ ఎ/సి - కోదాడ
ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి
విట్రోస్ 70 ఎ/సి - కోదాడ
రాఘవ - మిర్యాలగూడ
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
MYTHRI MOVIE DISTRIBUTORS LLP